

# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



సంపుటి: 04 సంచిక: 33 శుక్రవారం అక్టోబర్ 09, 2026 పేజీలు: 08 వెల: రూ.4.00


# 13 కోట్ల ఓట్లు ఏమయ్యాయి?

- ఓటర్ల జాబితాపై కేంద్రాన్ని నిలదీసిన రేవంత్ రెడ్డి
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్త పోరాటమని వ్యాఖ్య
- ఓటు హక్కుపై ప్రజల్లో ఉన్న సందేహాలకు సమాధానం చెప్పాలని డిమాండ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 8 మన దునియా ప్రతినిధి:**

ఓటర్ల జాబితాలో కోట్ల సంఖ్యలో ఓట్లు తగ్గిపోయాయంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, దేశంలో జరుగుతున్న నిరసనలు కేవలం కాంగ్రెస్ పార్టీ లేదా రాజకీయ కూటములకు సంబంధించినవి కాదని, ప్రజాస్వామ్య హక్కుల


మిగతా 2లో


# శ్రీ శ్రీనివాస కిడ్నీ సెంటర్ బరితెగింపు!

## అన్ని అనుమతులు ఉన్నా.. నిబంధనలు పాటిస్తున్నారా?

## అధికారుల పర్యవేక్షణ ఏది? జిల్లా వైద్యాధికారికి అంత ప్రత్యేక శ్రద్ధ ఎందుకు?

**మన దునియా,హనుమకొండ జిల్లా:అక్టోబర్ 08**

హనుమకొండలోని శ్రీ శ్రీనివాస కిడ్నీ సెంటర్ వ్యవహారశైలిపై పలు సందేహాలు తలెత్తుతున్నాయి. ఆస్పత్రికి అవసరమైన అనుమతులు ఉన్నప్పటికీ.. వాటికి అనుగుణంగా నిబంధనలు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయా? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఆస్పత్రికి సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించారా? నిర్వహిస్తే ఏం గుర్తించారు? ఏమైనా లోపాలు ఉంటే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్నది అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.

**అనుమతులు ఉంటే సరిపోతుందా?**

ఆస్పత్రికి అనుమతులు ఉండటం ఒక్కటే సరిపోదు. ఆ అనుమతులకు అనుగుణంగా నిబంధనలు కచ్చితంగా అమలవుతున్నాయా లేదా అన్నదే కీలకం. ఆస్పత్రి నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**రోగుల విషయంలో బాధ్యత ఎవరిది?**

చికిత్స కోసం వచ్చే రోగులు, వారి బంధువులతో సిబ్బంది గౌరవప్రదంగా వ్యవహరిస్తున్నారా? సిబ్బంది తీరుపై వచ్చే ఫిర్యాదులను అధికారులు పరిశీలిస్తున్నారా? ఫిర్యాదులు వస్తే వాటిపై తీసుకున్న చర్యలేంటి? అన్నది బయటకు రావాల్సి ఉంది.

**పార్కింగ్.. భద్రతా ప్రమాణాల సంగతేంటి?**

ఆస్పత్రి ప్రాంగణంలో పార్కింగ్ సౌకర్యం, అత్యవసర పరిస్థితుల్లో భద్రతా ఏర్పాట్లు, ఇతర మౌలిక వసతులు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? అన్నదానిపై అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**జిల్లా వైద్యాధికారికి ఎందుకింత ప్రత్యేక శ్రద్ధ?**

ఇతర ప్రైవేట్ ఆస్పత్రుల విషయంలో నిబంధనల అమలుపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నప్పుడు.. శ్రీ శ్రీనివాస కిడ్నీ సెంటర్ విషయంలో కూడా అదే స్థాయిలో పర్యవేక్షణ జరుగుతుందా? అనే సందేహాలు వినిపిస్తున్నాయి. ఈ ఆస్పత్రిపై ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీలు ఏమిటి? తనిఖీల్లో ఏమైనా లోపాలు గుర్తించారా? గుర్తిస్తే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే వివరాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**సమగ్ర తనిఖీ చేయాల్సిందే!**

ఆస్పత్రికి ఉన్న అనుమతులు, వాటి గడువు,అనుమతులకు అనుగుణంగా కొనసాగుతున్న వైద్య సేవలు,భద్రతా ప్రమాణాలు,పార్కింగ్,రోగుల నుంచి వచ్చే ఫిర్యాదులు తదితర అంశాలపై సమగ్ర తనిఖీ నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని పలువురు కోరుతున్నారు.




# పన్ను అధికారులకు అరెస్టు చేసే అధికారం లేదు

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 08**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అధ్యక్షతన గురువారం ఢిల్లీలో నిర్వహించిన జిఎస్టి కౌన్సిల్ 57వ సమా వేశం ముగిసింది, పన్ను అధికారులకు ఉన్న అరెస్టు అధికారాన్ని జీఎస్టీ మండలి రద్దు చేసింది. 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను చెల్లింపుదారు లకు సంబంధించిన అమలు, ప్రాసిక్యూషన్ నిబంధనలపై ముఖ్యమైన నిర్ణయా లు తీసుకున్నారు.




మిగతా 2లో

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శుక్రవారం
అక్టోబర్ 09, 2026

మొదటిపేజీ తరువాయి

# రాజ్‌భవన్ ముట్టడికి యత్నం

ఓటర్ల జాబితాలకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తోందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజల ఓటు హక్కులను పరిరక్షించడం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సంస్థలు పూర్తిస్థాయిలో స్వతంత్రంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత అత్యంత అవసరమని అన్నారు. ఓటర్ల జాబితాల విషయంలో వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం నేపథ్యంలో లోక్ భవన్, రాజ్‌భవన్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాజ్‌భవన్ వైపు వెళ్లకుండా అడ్డుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు చేపట్టారు. మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నిరసన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ఓటర్ల జాబితాల అంశంపై కాంగ్రెస్ పార్టీ తన ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని పార్టీ నాయకులు వెల్లడించారు.

# పంట ఎండుతోంది.. రైతు గుండె మండుతోంది

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతుల కష్టాలపై మన దునియా స్పెషల్**

**దిక్కుతోచని స్థితిలో అన్నదాత...**

**చేతికొచ్చిన పంటకు నీటి కష్టాలు...**

**ప్రభుత్వం వైపు ఆశగా చూపులు...**



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

కష్టపడి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి, నీటి సమస్యలు రైతన్నను వెంటాడుతున్నాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో సాగు చేసిన పంటలకు తగినంత నీరు అందకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కళ్లముందే పంటలు వాడిపోతుండటాన్ని చూసి అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నారు. ఏళ్ల తరబడి సాగుపైనే ఆధారపడి జీవిస్తున్న రైతులు పంటల కోసం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల రూపంలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. పంట చేతికొచ్చే దశలో నీటి కొరత ఏర్పడితే తమ శ్రమంతా వృథా అవుతుందని రైతులు వాపోతున్నారు. డిచ్పల్లి మండలం రాంపూర్ మల్లాపూర్, ఇందల్వాయి. మోపాల్. గాంధారి: .బాన్సువాడ నియోజకవర్గంలో పంటల పరిస్థితిపై సంబంధిత అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, నీటి సమస్యకు అత్యవసర పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు. రైతన్న కన్నీరు పెట్టకుండా పంటను కాపాడే చర్యలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు

**కళ్లముందే ఎండుతున్న పంటలు...**

పంటలకు కీలకమైన సమయంలో నీరు అందకపోవడంతో పొలాల్లో పచ్చదనం తగ్గి పంటలు ఎండిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. ఒకవైపు పెట్టుబడుల భారం.. మరోవైపు పంటను కాపాడుకోవాలన్న ఆందోళనతో అన్నదాతలు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

**ప్రభుత్వం వైపు ఆశగా చూపులు...**

పంటలను కాపాడేందుకు తక్షణమే నీటి వసతి కల్పించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రస్తుతం ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతు సంక్షేమం, సాగునీటి లభ్యతపై ప్రభుత్వం దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని అన్నదాతలు కోరుతున్నారు. అధికారులు వెంటనే పంట పొలాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను అంచనా వేసి, అవసరమైన చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొత్త జిల్లాల దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- అక్టోబర్ 10, 11న రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం
- అధికార వికేంద్రీకరణతో తెలంగాణలో మార్పులు వచ్చాయని వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 8 మన దునియా ప్రతినిధి:**



తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటుకు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా అక్టోబర్ 10, 11 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా దశాబ్ది కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పార్టీ నాయకులు, శ్రేణులకు పిలుపునిచ్చారు. కొత్త జిల్లాల ఏర్పాటు తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ఒక చారిత్రక ఘట్టమని, అధికార వికేంద్రీకరణ ద్వారా పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసిన నిర్ణయంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల ఏర్పాటు వల్ల కలిగిన ప్రయోజనాలు, అభివృద్ధి ఫలితాలను ప్రజలకు వివరించాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో అధికార వికేంద్రీకరణ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రజల ముంగిటికే పరిపాలనను తీసుకురావాలనే సంకల్పంతో కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలను అమలు చేసిందని తెలిపారు. గతంలో ఉన్న 10 జిల్లాలను 33 జిల్లాలుగా విస్తరించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు పరిపాలనా వ్యవస్థ చేరువైందని వివరించారు. కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా దశాబ్దాలుగా ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆకాంక్షలు నెరవేరాయని కేటీఆర్ అన్నారు. గతంలో జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే ప్రజలు 100 నుంచి 150 కిలోమీటర్ల వరకు ప్రయాణించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం వల్ల సమయం, వ్యయం రెండూ తగ్గాయని చెప్పారు. జిల్లా కేంద్రాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ సేవల సామర్థ్యం కూడా గణనీయంగా పెరిగిందని వివరించారు. జిల్లాల ఏర్పాటుతో ప్రభుత్వ కార్యాలయాలు, వైద్య సేవలు, విద్యా సంస్థలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి వేగం పెరిగిందని కేటీఆర్ తెలిపారు. కొత్త జిల్లాల అవసరాలకు అనుగుణంగా అనేక ప్రభుత్వ భవనాలు నిర్మించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేశామని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలయ్యే పరిస్థితి ఏర్పడిందని వివరించారు.అక్టోబర్ 10, 11 తేదీల్లో నిర్వహించే జిల్లా దశాబ్ది కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని విస్తృతంగా కల్పించాలని కేటీఆర్ సూచించారు. జిల్లాల సాధన కోసం ఉద్యమించిన సంయుక్త చర్యా సమితులు, ఉద్యమకారులను సన్మానించాలని, న్యాయవాదుల సంఘాలు, పాత్రికేయులు, ఉద్యోగులు, పెన్షనర్లు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలను కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాల అభివృద్ధిలో వారి పాత్రను గుర్తించి గౌరవించాలని అన్నారు.గత పదేళ్లలో ప్రతి జిల్లా సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, "అప్పుడు ఇప్పుడు" విధానంలో వచ్చిన మార్పులను ప్రజల ముందుకు తీసుకురావాలని కేటీఆర్ సూచించారు. ప్రతి జిల్లా తన ప్రత్యేక విజయగాథలను ప్రజలకు తెలియజేయాలని, స్థానిక మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. జిల్లాల ఏర్పాటు కేవలం పరిపాలనా పునర్వ్యవస్థీకరణ కాదని, ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులను ప్రజలకు చేరువ చేసిన చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. తెలంగాణలో జరిగిన ఈ మార్పులను ప్రజలకు గుర్తు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# 13 కోట్ల ఓట్లు ఏమయ్యాయి?

**న్యూఢిల్లీ, అక్టోబర్ 8 మన దునియా ప్రతినిధి:**



ఓటర్ల జాబితాలో కోట్ల సంఖ్యలో ఓట్లు తగ్గిపోయాయంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, దేశంలో జరుగుతున్న నిరసనలు కేవలం కాంగ్రెస్ పార్టీ లేదా రాజకీయ కూటములకు సంబంధించినవి కాదని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. దేశ ప్రజల ఓటు హక్కును కాపాడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని, దానిపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.భారత స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి మహనీయులు తమ జీవితాలను అంకితం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడికి సమాన ఓటు హక్కు కల్పించారని అన్నారు. పేద, ధనిక, గ్రామీణ, పట్టణ, కుల, మత భేదాలు లేకుండా ప్రతి పౌరుడికి ఓటు హక్కు లభించడం వల్లే ప్రజాస్వామ్యం బలపడిందని చెప్పారు. ప్రజలే తమకు నచ్చిన ప్రభుత్వాలను ఎన్నుకునే హక్కు పొందారని, ఆ హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపరచకూడదని పేర్కొన్నారు.దేశంలో జనాభా నిరంతరం పెరుగుతున్నప్పటికీ ఓటర్ల సంఖ్య తగ్గినట్లు కనిపించడం అనేక ప్రశ్నలకు దారితీస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. 2014లో సుమారు 81 కోట్ల మంది ఓటర్లు ఉండగా, 2019లో అది 91 కోట్లకు, 2024లో 97 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం 13 కోట్ల ఓట్లు తగ్గిపోయాయనే పరిస్థితి ఎలా ఏర్పడిందని ప్రశ్నించారు. జనాభా 140 కోట్లకు చేరుకున్న సమయంలో ఓటర్ల సంఖ్య తగ్గిపోవడం వెనుక కారణాలు ఏమిటో దేశ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు.ప్రజలను మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో విభజిస్తూ రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ సమాన హక్కులు ఉండాలని, ఓటు హక్కు విషయంలో వివక్షకు తావులేకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీల ఓటు హక్కుల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బలహీన వర్గాల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వారి హక్కులను కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను కేవలం రాజకీయ కార్యక్రమాలుగా చూడరాదని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కుపై అనుమానాలు తలెత్తినప్పుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని చెప్పారు. ప్రజల్లో నెలకొన్న సందేహాలను తొలగించి ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఓటు విలువైనదని, ఒక్క ఓటు కూడా అన్యాయంగా తొలగించబడకూడదని అన్నారు. దేశ ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వడంతో పాటు ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో వెనక్కి తగ్గబోమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# పన్ను అధికారులకు అరెస్టు చేసే అధికారం లేదు

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 08**




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అధ్యక్షతన గురువారం ఢిల్లీలో నిర్వహించిన జిఎస్టి కౌన్సిల్ 57వ సమా వేశం ముగిసింది, పన్ను అధికారులకు ఉన్న అరెస్టు అధికారాన్ని జీఎస్టీ మండలి రద్దు చేసింది. 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను చెల్లింపుదారు లకు సంబంధించిన అమలు, ప్రాసిక్యూ షన్ నిబంధనలపై ముఖ్యమైన నిర్ణయా లు తీసుకున్నారు. ముఖ్యంగా జీఎస్టీ అధికారులకు ఉన్న అరెస్ట్ అధికారాలను తొలగిస్తూ.. కౌన్సిల్ నిర్ణయించింది. దీంతో జీఎస్టీ ఉల్లంఘనలకు సంబంధించి పన్ను అధికారులు నేరుగా అరెస్ట్ చేసే అవకాశం ఇక ఉండదు. ఇప్పటి వరకు తీవ్రమైన పన్ను ఎగవేత, నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వంటి కొన్ని కేసుల్లో జీఎస్టీ అధికారులు అరెస్ట్ చేసే అధికారం ఉంది. ఈ అధికారాన్ని పరిమితం చేయడం ద్వారా సాధారణ పన్ను వివాదాలు, వ్యాపార సంబంధిత పొరపాట్లు క్రిమినల్ చర్యల స్థాయికి వెళ్లకుండా చూడాల నే ఉద్దేశంతో సంస్క రణలు తీసుకొచ్చింది కేంద్రం. పన్ను బకాయిల వసూలు, వడ్డీ, జరిమానాల విధింపు వంటి ఇతర చర్యలు మాత్రం కొనసాగుతాయి.

# స్థానిక ఎన్నికలే లక్ష్యం.. ప్రతి వార్డులో టీడీపీ గెలుపే ధ్యేయం

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 8**

చిలకలూరిపేట: రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే యూనిట్ సమావేశాల్లో భాగంగా చిలకలూరిపేట పట్టణంలోని 10, 11వ వార్డుల యూనిట్ సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గారి ఆదేశాల మేరకు 10, 11వ వార్డుల యూనిట్ ఇన్‌చార్జి అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో, వార్డు అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ పర్యవేక్షణలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 8వ క్లస్టర్ ఇన్‌చార్జి ముల్లా కరీముల్లా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పఠాన్ సమద్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, ప్రత్తిపాటి పుల్లారావు గారి మార్గదర్శకత్వంలో ప్రతి నెల మొదటి బుధవారం యూనిట్ సమావేశాలు నిర్వహించి, మైటీడీపీ యాప్ ద్వారా సమావేశాల సారాంశాన్ని పార్టీకి తెలియజేయడం కొనసాగుతున్న ప్రక్రియ అన్నారు. అయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి వార్డులో టీడీపీ గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభిం





# రేపు లేదా 12న స్థానిక నోటిఫికేషన్: సీఎం

స్థానిక సంస్థల ఎన్నికలపై జవీ జదీచీ కీలక ప్రకటన చేశారు. నిన్న క్యాబినెట్ భేటీలో ఈ అంశం చర్చకు వచ్చింది. దీజ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే నోటిఫికేషన్ ఇవ్వడానికి ఏర్పాట్లు పూర్తయినట్లు జవీ వెల్లడించారు. రేపు లేదా ఈ నెల 12న నోటిఫికేషన్ రావడం ఖాయమని చెప్పారు. అర్బన్ లోకల్ బాడీలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించే ఆలోచన ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ చీూఎ నెలాఖరుకు ముగుస్తుందని తెలిపారు.



# పేటలో కారు బీభత్సం తప్పిన పెను ప్రమాదం

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 8**

చిలకలూరిపేట పండరీపురం వాటర్ ట్యాంక్ ఎదురు బజార్‌లో మద్యం మత్తులో కారు నడిపిన వ్యక్తులుమితిమీరిన వేగంతో ఓ వ్యక్తిని ఢీకొట్టడంతో చేయి విరిగిన వైనంఅనంతరం అదుపుతప్పి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మను ఢీకొట్టిన కారు  కారు డ్రైవర్ పరారీ ఉన్నట్లు సమాచారంప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసంఎయిర్‌బ్యాగులు తెరుచుకోవడంతో కారులోని ఇద్దరు వ్యక్తులకు తప్పిన ప్రాణాపాయంసమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తుపూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# డ్రగ్స్, ర్యాష్ డ్రైవింగ్‌పై అవగాహన

నరసరావుపేట ు౹ుచీ కాలేజీ  ఫార్మసీ విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన సదస్సునరసరావుపేట ు౹ుచీ కాలేజీ ఫార్మసీ మరియు ఫిజియోథెరపీ విద్యార్థులకు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి ×ూా ఆదేశాల మేరకు, ఙూా ఎం. హనుమంతరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ జ× లోకనాథం పర్యవేక్షణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ర్యాష్ డ్రైవింగ్‌తో జరిగే ప్రమాదాలు, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, వాహనాలు నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రించి బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.




# మోదీ నాయకత్వంలో సరికొత్త అభివృద్ధి సంక్షేమంతో భారత కీర్తి విశ్వవ్యాప్తమైంది : ప్రత్తిపాటి

**ప్రధాని మోదీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పురస్కరించుకొని బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రత్తిపాటి.**

**సేవా జ్యోతియాత్ర ర్యాలీలో హుషారుగా బుల్లెట్ నడిపి, కూటమి శ్రేణుల్ని ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే.**

2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నేటి వరకు ప్రధాని మోదీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై నేటి యువత ఆలోచన చేయాలని, ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచగురువుగా మారిన తీరుని ఒక పాఠ్యాంశంగా అధ్యయనం చేయాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. గురువారం చిలకలూరిపేట పట్టణంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన సేవా జ్యోతి యాత్ర బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఎన్.ఆర్.టీ కూడలి నుంచి రిజిస్ట్రార్ కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో ఆయన హుషారుగా బుల్లెట్ నడిపి, కూటమి శ్రేణుల్ని ఉత్సాహపరిచారు. అనంతరం ప్రత్తిపాటి ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు.  25 ఏళ్ల ప్రజాసేవ.. సామాన్య విషయం కాదు..ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా 25 ఏళ్లు నిర్విరామంగా ప్రజలకు, దేశానికి సేవలు అందించడం సామాన్య




# సింగరేణి స్కూల్‌లో 'పౌష్టిక అల్పాహార' (టిఫిన్) కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ

**మన దునియా, అక్టోబర్ 08,మంచిర్యాల జిల్లా**

విద్యార్థుల శారీరక ఆరోగ్యం, మానసిక వికాసమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'పౌష్టిక అల్పాహార' (బ్రేక్‌ఫాస్ట్) కార్యక్రమాన్ని గురువారం రోజున మందమర్రిలోని సింగరేణి హైస్కూల్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) ఎన్. రాధాకృష్ణ  ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు స్వయంగా అల్పాహారాన్ని వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం  ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ రేపటి పౌరులైన పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం, చదువును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పౌష్టిక అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టడం ఎంతో అభినందనీయం. ఉదయాన్నే పోషకాహారం లభించడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత పెరుగుతుంది. మన ప్రాంతంలో ఏర్పాటు చేసిన సెంట్రల్  మోడర్న్ కిచెన్ ప్రారంభోత్సవం రోజునే, అక్కడ నుంచి మన సింగరేణి స్కూల్ పిల్లలకు కూడా అల్పాహారాన్ని అందించాలని అడిగాము. గురువారం నుంచి మన పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన బ్రేక్‌ఫాస్ట్ అందడం చాలా సంతోషంగా ఉంది" అని తెలిపారు. రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి  ఎన్. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క  ఆదేశానుసారం, ఈ మోడర్న్ కిచెన్ సెంటర్ నిర్మాణానికి సింగరేణి యాజమాన్యం తమ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కింద రూ. 50 కోట్ల భారీ నిధులను 7, 8 మోడర్న్ కిచెన్‌సెంటర్లకు అందించిందని జీఎం వెల్లడించారు. అలాగే  మంచిర్యాల్ డిస్ట్రిక్ లోని  మోడరన్ కిచెన్ సెంటర్ కు 7.5 కోట్లు ఇవ్వడం జరిగింది.  అంతర్జాతీయ స్థాయి సాంకేతికతతో, అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నిపుణులైన వంటగాళ్ల (ప్రొఫెషనల్ కుక్స్) ద్వారా ఈ ఆహారాన్ని సిద్ధం చేస్తున్నారని ప్రశంసించారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా సీఎస్ఆర్ నిధుల ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు,విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ నిధులను కేటాయించడం ఎంతో తృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఆరోగ్యంగా ఉంటూ చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో  డీజీఎం (పర్సనల్) సిహెచ్.అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం  పాఠశాల ఉపాధ్యాయులు,  పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# జగన్ పాలనలో ప్రజారోగ్యం గాల్లో దీపంలా మారింది : ప్రత్తిపాటి

ప్రజలు అభివృద్ధిని మర్చిపోయి.. దుర్మార్గాలు, అరాచకాలు, అవినీతి మధ్య బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే ప్రజలు నిజమైన అభివృద్ధి, సంక్షేమం చూస్తున్నారు.  చంద్రబాబు పాలనలో ప్రజలకు కొరత లేకుండా సంక్షేమం. ప్రజలు ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం ఉంచాలి. ప్రజారోగ్య రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది.  వైద్యులు, వైద్యసేవల పనితీరుపై నిత్యం ర్యాంకులు ఇస్తూ, ప్రజాసేవల్లో జవాబుదారీతనం పెంచుతోంది. రూ.1.45 కోట్లతో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి. పలు వార్డుల్లో రూ.60.50 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, కమ్యూనిటీ హాల్ కు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే.జగన్ పాలనలో ప్రజలు అభివృద్ధిని మర్చిపోయి... దుర్మార్గాలు, అరాచకాలు, అవినీతి మధ్య బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారని, 2024 ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాకే వారికి నిజమైన స్వేచ్ఛ లభించిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన పట్టణంలో పలు వార్డుల్లో పర్యటించి అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.








# 'సూర్య ఘర్' ను సద్వినియోగం చేసుకోవాలి - విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం పొందండి: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట:**

పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రజలు విరివిగా సద్వినియోగం చేసుకోవాలని, విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం పొందాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. గురువారం పట్టణంలోని వెంకటేష్ గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన 'సేవా సేతు అభియాన్ - ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన' అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూర్య ఘర్ పథకం గృహ విద్యుత్ వినియోగదారులకు వరమని, కేంద్ర ప్రభుత్వ రాయితీలతో పాటు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. పర్యావరణ హితమైన సోలార్ పవర్ ప్యానెళ్ల వాడకంతో ప్రజలకు ఎనలేని మేలు కలుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేలా, విద్యుత్ లోటు లేకుండా ప్రభుత్వం ఇప్పటికే అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నేతలు మద్దుమాల రవి, కందుల రమణ, మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు,



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# మంత్రి వివేక్ వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా

## ఓట్ల తొలగింపులో అవకతవకలకు బాధ్యత వహిస్తూ

## సి ఈ సి వెంటనే రాజీనామా చేయాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి





**మన దునియా, అక్టోబర్ 08,మంచిర్యాల జిల్లా**

కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఓట్ల తొలగింపు ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలకు వ్యతిరేకంగా మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపు మేరకు మందమర్రి పాత బస్టాండ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఈ భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఓట్ల తొలగింపులో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ సి ఈ సి వెంటనే రాజీనామా చేయాలి ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ధర్నాలో పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ప్రజల ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే ఎలాంటి చర్యలను సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మైనారిటీ విభాగం అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ఓటరు జాబితాలో మీ పేరు ఉందో లేదో సరిచూసుకోండి

## రేపటి నుండి బీఎల్వోల ఇంటింటి పర్యటన!



"ప్రతి అర్హత కలిగిన ఓటరుకు చోటు... అనర్హుల తొలగింపే జుజ× లక్ష్యం!""మీ పేరు పొరపాటున తొలగించబడిందా? రేపే ఫారం-6 నింపి ఓటరుగా నమోదు చేసుకోండి!""సరైన ఓటరు జాబితా భాగస్వామ్య ప్రజాస్వామ్యం!"96-చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు ముఖ్యాంశాలు: భారత ఎన్నికల సంఘం (జుజ×) ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా, 96-చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభమైంది.9 ముఖ్యమైన అంశాలు: ఇంటింటి పర్యటనలు: ముసాయిదా మరియు నోటీసు దశల్లో వివిధ కారణాల వల్ల (మరణం, స్థల మార్పు, బహుళ నమోదులు) తొలగించబడిన మొత్తం 30,456 మంది ఓటర్ల స్థితిని పునఃధృవీకరించేందుకు బీఎల్వోలు రేపటి నుండి ఇంటింటికీ రానున్నారు. పొరపాటున పేరు తొలగించబడితే: ఒకవేళ మీ పేరు పొరపాటున తొలగించబడి ఉంటే, బీఎల్వోల సహాయంతో వెంటనే ఫారం-6 నింపి నిరంతర నవీకరణ (జశీత్‌అఅబశీబం ఖజూఃఖ్‌అశీఅ) ద్వారా మళ్లీ నమోదు చేసుకోవచ్చు. తుది ఓటరు జాబితా: తుది జాబితా 16.10.2026న ప్రచురించబడుతుంది. నమోదు అవకాశాలు: ప్రతీ ఏడాది జనవరి 1, ఏప్రిల్ 1, జులై

# మిఠాయి ఖార్ఖానాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 08**

బతుకమ్మ పండగ సీజన్ సమీపిస్తున్న వేళ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు. క్యూర్ పరిధిలో ఉన్న 12 పేనీలా తయారీ కేంద్రాలపై గురువారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మిఠాయి ప్రియులకు దిమ్మతిరిగిపోయే విషయాలను అధి కారులు గుర్తించారు. కేంద్రాల్లోదారుణ పరిస్థితులను చూసి అధికారులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పేణీల ను తయారు చేసే కార్మికులు కనీస పరి శుభ్రతా నియమాల ను పాటించడం లేదని గుర్తించారు. హెయిర్ క్యాప్స్, గ్లోవ్స్ వంటి రక్షణ పరికరాలు లేకుండా నే, మురికి దుస్తులు ధరించి, ఒంటి నిండా పట్టిన చెమటతోనే ఆహార పదార్థాలను తయారు చేస్తున్నట్లు అధికారులు తేల్చా రు.పేణీల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను, తయా రైన మిఠాయిలను ఏమాత్రం పరిశుభ్రత లేని నేలపైనే ఉంచి విక్రయాలకు సిద్ధం చేస్తున్నట్లు తనిఖీల్లో బయటపడింది.

**ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు లేవు.. ప్రదర్శనలోనూ ఉల్లంఘనలు**

ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం ప్రతీ ఆహార తయారీ కేంద్రానికి చెల్లుబాటయ్యే లైసెన్స్ తప్పనిసరి. అయితే ఈ 12 కేంద్రాల్లో చాలా ఖార్ఖానాలు ఎలాంటి లైసెన్సులు లేకుండా నే అక్రమంగా కొనసాగుతున్నట్లు అధికారులు నిర్ధారించారు. లైసెన్సులు ఉన్న కొన్ని సంస్థలు కూడా నిబంధనల ప్రకారం బోర్డులను ప్రదర్శిం చకుండా ఉల్లంఘన లకు పాల్పడుతున్న ట్లు గుర్తించారు. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ కల్తీ, అపరి శుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటా మని, ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారం చర్య లు తీసుకుంటామని అధికారులు తెలిపారు..



# గ్రామాభివృద్ధే ధ్యేయంగా సర్పంచ్ రాజేష్ ముందడుగు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## రోడ్లకు మరమ్మతులు.. త్రాగునీటి సమస్యకు పరిష్కారం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 08:**

జన్నారం: గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా దేవునిగూడ గ్రామపంచాయతీ పాలకవర్గం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా దేవునిగూడ సర్పంచ్ రామటెంకి రాజేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరుపల్లె, చర్లపల్లి, నాయకపుగూడ, ఎస్టీ తండా ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టారు.రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు, పొదలను ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. అలాగే రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు, వాహనదారులకు రాకపోకలు సులభతరం కానున్నాయి.అదేవిధంగా కొత్తూరుపల్లెలోని నాయకపుగూడలో చాలా కాలంగా నెలకొన్న త్రాగునీటి సమస్యను సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించారు. వేసవిలోనూ, ఇతర సమయాల్లోనూ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని సర్పంచ్ రామటెంకి రాజేష్ పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, రహదారులు, త్రాగునీరు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. పంచాయతీ పరిధిలో చేపట్టిన పనులతో ప్రజలకు నేరుగా ప్రయోజనం కలగడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు.





# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు వేగంగా చేపడుతునట్లు రాష్ట్ర ఎన్నికల కమీషనర్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు వేగంగా చేపడుతునట్లు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అనిల్ చంద్ర పునీత కు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు.గురువారం రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ విజయవాడ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అనిల్ చంద్ర పునీత, సెక్రటరీ లు మల్లికార్జున రావు , సంపత్ కుమార్ లు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పల్నాడు జిల్లా కలక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల , ఎస్పీ జగదీశ్ అధహళ్లి , సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో అత్యంత సమస్యాత్మక , అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందని శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలింగ్ ప్రక్రియను మూడు విడతల్లో నిర్వహించాలని పోలీసు శాఖతో సంప్రదించి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్నికల సామాగ్రి కొనుగోలు ప్రక్రియ చేపట్టడం జరిగిందని , ఇప్పటికే పోలింగ్ సామాగ్రికి సంబంధించిన వర్క్ ఆర్డర్లు జారీ చేయడం జరిగింది




# నేటితో కేసీఆర్ సర్కారు ప్రజారంజక పాలనకు పదేళ్లు

## - నిజామాబాద్ లో దశాబ్ది పండుగకు భారీ ఏర్పాట్లు

## - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :నిజామాబాద్, అక్టోబరు 8:-**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో ఆవిష్కృతమైన స్వర్ణయుగం గురించి మననం చేసుకోవడానికి శుక్రవారం నిజామాబాద్ జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున పదేళ్ల పండుగ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీ ఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ నగరంలోని బీ ఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరగనున్న పదేళ్ల పాలన వేడుకల్లో బీ ఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమ, పాలనా ప్రస్థానాలను ఒక సారి నెమరువేసుకొని ఉద్యమ కారులుగా తమ అనుభవాలను భావితరాలతో పంచుకుంటామని జీవన్ రెడ్డి వివరించారు ఉద్యమ చరిత్రకు నిలువెత్తు నిదర్శనం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామని ఆయన వెల్లడించారు. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు, కవులు, కళాకారులు, జేఏసి నాయకులను ఈ సందర్భంగా సత్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్,షకీల్ ఆమేర్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు, బాజిరెడ్డి జగన్,మాజీ మేయర్ నీతూ కిరణ్ తదితరులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. కావున నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,కవులు,కళాకారులు,మేధావులు,మహిళలు,యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ పదేళ్ల పండుగను విజయవంతం చేయాలని జీవన్ రెడ్డి ఆయన కోరారు.

RNI Number TELTEL/2023/85680

# విద్యార్థుల సంక్షేమంలో భాగంగా బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





**మన దునియా, అక్టోబర్ 8,మంచిర్యాల జిల్లా**

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మండల తహసీల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి . బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సి.ఎం. బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు చదువుపై మరింత శ్రద్ధ చూపేలా ప్రోత్సహించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. మందమర్రి మోడల్ స్కూల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక కావడం సంతోషకరమని, తాను ఎం.పి.గా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి మందమర్రిలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయించానని తెలిపారు. విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత, క్రమశిక్షణతో చదువుకుంటే ఎంచుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో వసతి సదుపాయంతో కూడిన 2 వేల 500 విద్యార్థులకు సోమన్‌పల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదిలో ఈ పాఠశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి, వాటిని దశల వారీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు ఫారెస్టు అధికారులు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

## - ధర్నా సీపీఎం ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నాగారం ప్రాంతవాసులకు దొడ్డి కొమురయ్య నగర్, విష్ణు నగర్ బహుజన కాలనీ, అసద్ బాబానగర్ ఏరియాలలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు ఫారెస్ట్ ఆఫీసర్లు గత రెండు మూడు రోజులుగా నోటీసులు ఇచ్చి ఏడు రోజుల్లో గా ఖాళీ చేయకపోతే గుడిసెలు తొలగిస్తామని ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడాన్ని నిరసిస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, నగర కార్యదర్శి బి సుజాతలు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నటువంటి నిరుపేదలని నోటీసులు ఇచ్చి ఖాళీ చేయడం తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికే సిసి రోడ్లు, కరెంటు స్తంభాలు, మీటర్లు, మంచినీటి కలెక్షన్లు, మురికి కాలువలు ఇలా అనేక నిర్మాణాలు జరిగినప్పటికీ ఇప్పుడు ఫారెస్ట్ ఏరియా అని ప్రజలను మనోవేదనకు గురి చేస్తున్నారని అన్నారు. ఫారెస్టా ఆఫీసర్స్ ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకొని ప్రజల మనోవేదనకు పరిష్కార మార్గం చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇస్తామని, ఇందిరమ్మ ఇల్లు నిర్మించే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని, బలవంతంగా ఇల్లు తొలగించి నిరుపేదలను ఇబ్బంది పెట్టే పరిస్థితి వస్తే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఈ పోరాటాల్లో జరగబోయే పరిణామాలకి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు రజియా మాజిత, యశోద, జై శ్రీ, దీక్షిత, పంచ పూల, నాస్మిన్, సుందర్,సంగీత, అంజయ్య, కాంత లక్ష్మి గుడిసె నివాసులు తదితరులు పాల్గొన్నారు.




# మెండోరా మండలంలో భారీ చోరీ

## కేసు నమోదు చేసిన పోలీసులు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

మెండోరా మండల పరిధిలోని దుదిగాం గ్రామంలో దొంగలు పడి భారీగా బంగారం, వెండి, నగదును దోచుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం. దుదిగాం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి ఇంట్లో, అక్టోబర్ 7వ తేదీ (బుధవారం) రాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువాలోని 3 తులాల బంగారం, అరకిలో (500 గ్రాములు) వెండి మరియు ₹1,00,000 (లక్ష రూపాయల) నగదును దొంగిలించి పరారయ్యారు. బాధితుడు చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెండోరా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఎస్సై సుహాసిని.దర్యాప్తు వేగవంతం చేశామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.




# 'ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు : ప్రత్తిపాటి

## - ప్రజలకు నాణ్యమైన వైద్య, విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

## - ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

విద్య వైద్య రంగాల్లో ప్రభుత్వం, సంబంధిత విభాగాల యంత్రాంగం ఉత్తమ పనితీరు కనబరుస్తున్నాయని, ప్రజలకు నాణ్యమైన, మేలైన విద్య, వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.గురువారం సాయంత్రం ఆయన స్థానిక 100 పడకల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, పాలకవర్గ సభ్యులు, వైద్యేతర సిబ్బంది, ఏ.ఎన్.ఎమ్ లతో సమావేశమైన ప్రత్తిపాటి.. ప్రజలకు అందుతున్న వైద్యసేవలు, వైద్యులు, వైద్యేతర సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడారు.చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అభివృద్ధి నిధుల్ని సక్రమంగా వినియోగిస్తున్నామని, 100 పడకల ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత





# భద్రకాళి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు

## 11 నుంచి 21 వరకు వైభవంగా ఉత్సవాలు

## మీడియా సమావేశంలో ఆలయ ఈవో రామల సునీత వెల్లడి

**మన దునియా,వరంగల్:అక్టోబర్ 08**

ఓరుగల్లు ఇలవేల్పు దైవంగా కొలువుదీరిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈనెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రామల సునీత తెలిపారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఉత్సవాల వివరాలను ఆమె వెల్లడించారు.

**భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆలయ అర్చకులు శేషు, ఇతర అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎట్టకేలకు వర్ధన్నపేటలో ప్రేమజంట ఒక్కటైంది!

## నాలుగో రోజు దీక్షకు ముగింపు.. శ్రీకాంత్-శ్రీదేవి పెళ్లి

## ఎమ్మెల్యే నాగరాజు చొరవతో పెళ్లికి అంగీకారం

## తల్లిదండ్రులు, మున్సిపల్ చైర్మన్ సారంగపాణి సుజాత సమక్షంలో దండలు మార్చుకున్న జంట

**మన దునియా,వరంగల్ జిల్లా:అక్టోబర్ 08**

ప్రియుడు శ్రీకాంత్‌తో పెళ్లి జరిపించాలంటూ గత మూడు రోజులుగా అతడి ఇంటి ఎదుట దీక్ష చేస్తున్న దళిత యువతి శ్రీదేవికి ఎట్టకేలకు న్యాయం జరిగింది. నాలుగో రోజు శ్రీకాంత్-శ్రీదేవి పెళ్లి దండలు మార్చుకుని ఒక్కటయ్యారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకుని ఇరువర్గాలతో మాట్లాడటంతో శ్రీకాంత్ పెళ్లికి అంగీకరించినట్లు తెలిసింది.వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ సారంగపాణి, సుజాత దంపతుల సమక్షంలో ప్రేమజంట వివాహ బంధంతో ఒక్కటైంది. మూడు రోజులుగా యువతి చేస్తున్న నిరసన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడంతోపాటు, ఆమె వద్ద ఉన్నట్లు చెబుతున్న ఆధారాలు, వివరాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం!!యువతి ఆందోళనపై వివిధ వర్గాల నుంచి స్పందనలు రావడంతో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు చెబుతున్నారు. చివరకు ఇరువర్గాల సమక్షంలో పెళ్లికి అంగీకారం కుదిరి ప్రేమజంట ఒక్కటైంది.పార్టీ ప్రతిష్ఠ కోణంలోనూ చర్చఅయితే ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే చొరవ వెనుక ఆడపిల్లకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోపాటు, విషయం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీయడంతో పార్టీ ప్రతిష్ఠకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఆలోచన కూడా ఉండి ఉండొచ్చన్న చర్చ స్థానికంగా వినిపిస్తోంది.చివరకు ఒక్కటైన ప్రేమజంటమూడు రోజులుగా కొనసాగిన నిరసనకు పెళ్లితో తెరపడటంతో శ్రీదేవి కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రేమజంట వివాహ బంధంతో ఒక్కటవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శుక్రవారం
అక్టోబర్ 09, 2026

# రాహుల్ అరెస్టు నిరంకుశ వైఖరికి పరాకాష్ఠ

## - మాజీ మంత్రి, వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు కొండా సురేఖ.

**మన దునియా,వరంగల్:అక్టోబర్ 08**

రాహుల్‌గాంధీ అరెస్టు కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ఠ అని మాజీ మంత్రి కొండా సురేఖ విమర్శించారు. ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరంగల్‌లో పాదయాత్ర నిర్వహించారు. సీఈసీ గ్యానేష్ కుమార్ రాజీనామా చేయాలని సురేఖ డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. పాదయాత్రలో రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, తాజా మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, తూర్పు కాంగ్రెస్ నాయకులు బస్వరాజు రాజ్‌కుమార్, గడ్డమీది రాజేష్, రమేష్, జక్కం ప్రవీణ్, బూర రత్నసాగర్, సిలివేరు రాజు, దాసరి రాజేష్, జూలూరి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లాలో ముగ్గురు పోలీసులపై సస్పెన్షన్ వేటు

**మన దునియా,కరీంనగర్ జిల్లా:అక్టోబర్ 08**

కరీంనగర్ జిల్లాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐ బొల్లం రమేష్, ఎస్ఐ అన్వర్, కానిస్టేబుల్ అజీజోద్దీన్‌లను పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అక్రమంగా మట్టి తరలించే వారి నుంచి రూ.50 వేలు తీసుకున్నారనే ఆరోపణలపై బాధితుడి ఫిర్యాదుతో విచారణ జరిపిన అనంతరం ఈ చర్యలు తీసుకున్నారు. నిన్న వీరిని ఏఆర్‌కు అటాచ్ చేస్తూ బదిలీ చేసిన సీపీ, విచారణ నివేదిక ఆధారంగా గురువారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు....



# పూసూర్ దగ్గర గోదావరిలో పడి బాలుడు మృతి

**మన దునియా, వాజేడు, అక్టోబర్ 8**

వాజేడు మండలం పూసూరు గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలు గోదావరి నదిలో పడి ప్రాణాలు కోల్పోయాడు బాలుడి పేరు కుమ్మరి యశ్వంత్ వయసు ఆరు సంవత్సరాలు తండ్రి వెంకటేష్ పూసూరు గ్రామం గోదావరి నది పక్కనే ఉండటంతో స్నేహితులతో కలిసి బహిర్భూమికీ పక్కనే ఉన్న గోదావరి వైపు వెళ్లారు కాలుజారి గోదావరి లో పడి గల్లంతయ్యాడు మూడు గంటలైనా తిరిగి రాకపోవడం తో బాలుడుతో పాటు వెళ్లి న మరో బాలు ని ఆడుగ గా గోదావరిలో గల్లం అయినట్టు చెప్పాడు దీంతో గ్రామస్తులు అక్కడికి వెళ్లి గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టగా ఆ బాలుడు మృతదేహం లభ్యమైంది ఘటన విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది అక్కడికి వెళ్లి విచారణ చేపట్టారు ఒక్కగా నొక్క కొడుకు మృతి గా తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపి స్తున్నారు



# సిరికొండ కస్తూర్బా బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అధికారులపై ఆగ్రహం







### నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### కస్తూర్బా బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### అటెండెన్స్ నమోదు వివరాలలో తేడాలు ఉన్నట్లు గమనించిన కలెక్టర్

### విధుల పట్ల నిర్లక్ష్యంగా కఠిన చర్యలు తప్పవు

**నిజామాబాద్ ప్రతినిధి : మన దునియా :**

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల పరిసరాలను, వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు. పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులు విష కీటకాల బారినపడితే ఎవరు బాధ్యులని నిలదీశారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని, దోమలు వృద్ధి చెందకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది, విద్యార్థినుల హాజరును ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో అమలు చేస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. పలువురు సిబ్బంది అటెండెన్స్ నమోదు వివరాలలో తేడాలు ఉన్నట్లు గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. హాజరులో లోపాలు ఉంటే జీతాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. టాయిలెట్లు, ఫ్లోరింగ్ తదితర నిర్మాణాల పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదని సంబంధిత ఇంజినీరింగ్ విభాగం అధికారులను ప్రశ్నించారు. కస్తూర్బా విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, తక్షణమే పనులు చేపట్టి నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాసిరకం బియ్యం, సరుకులు కేటాయిస్తే వెంటనే మండల అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. ఆర్.ఓ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, మరమ్మత్తులు చేయించాలని, వీలుపడని పక్షంలో కొత్త ప్లాంట్ కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. పాఠశాల ఆవరణ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, తాను వారం పది రోజుల తర్వాత మళ్లీ పాఠశాలను సందర్శిస్తానని, ఆలోగా అన్ని లోటుపాట్లను చక్కదిద్దుకోవాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లను క్రమం తప్పకుండా సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించాలని మండల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ ఆరీఫ్ అహ్మద్, ఎంఈఓ రాములు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ షేక్ పర్వీన్ తదితరులున్నారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు

**నిజామాబాద్ జిల్లా మన దునియా:**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు బతుకమ్మ ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.అధ్యాపకులు, విద్యార్థులంతా కలిసి తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు ప్రతిబింభించేలా తీరొక్క పువ్వులతో బతుకమ్మ ను అలంకరించి, ఆటపాటలతో అలరించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికీ బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ కే. వనజ, సభ్యురాలు నవనీత తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొని, విజయవంతం చేశారు.





# దసరా వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఇంటికి తాళం వేస్తే పలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ధర్పల్లి సిఐ రామన్ తెలిపారు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**




నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని దసరా పండుగ సెలవులలో ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఇండ్ల భద్రతపై తీవ్రప్రమత్తంగా ఉండాలని ధర్పల్లి సిఐ రామన్ స్పష్టం చేశారు. ఈ మేరకు పండుగ నైట్ పద్యంలో ప్రజలు పాటించవలసిన కీలక భద్రత మార్గదర్శకాలతో కూడిన ప్రత్యేక పట్టణంలో విడుదల చేశారు తాళం వేసిన ఇల్లును టార్గెట్ చేసే దొంగలు ఆట కట్టించేందుకు పౌరులందరూ ఈ కింది నిబంధనలను తప్పక పాటించాలని కోరారు తీసుకోవాల్సిన ముఖ్యమైన భద్రత చర్యలు. ఇంటి సమాచారం గోప్యతో ఎవరికి తెలియనివ్వకూడదని. మీరు బయటకు వెళ్తున్న విషయాన్ని ఎట్టి పరిస్థితిలోనూ సోషల్ మీడియాలో ముందుగా పోస్ట్ చేయవద్దు. ప్రయాణం పూర్తి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాతే ఫోటోలు లేదా వివరాలు షేర్ చేయొద్దని సూచించారు ఆభరణాలు విలువైన వస్తువులను ఇంట్లో బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం. పక్కింటి వారికి వాటిని ఇచ్చి వెళ్లడం వంటి పనులు చేయకద్దని చెప్పారు . తాళం వేసి ఊరికి వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో ముందస్తుగా సమాచారం అందించాలన్నారు. కాలనీ వాసు అందరూ కలిసికట్టుగా ఒక ప్రత్యేక గస్తీ దళాని ఏర్పాటు చేసుకోవడం ద్వారా రక్షణను పెంచుకోవచ్చు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి అని తెలిపారు. ఈ ప్రయాణ వివరాలను ఇరుగు పొరుగు వారికి తెలిపి. ఇంటిని కనిపెట్టి ఉండమని కోరండి. అలాగే వారి ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోండని చెప్పారు. ప్రయాణానికి ముందు విద్యుత్ సరఫరా. గ్యాస్ సిలిండర్. రెగ్యులేటర్. ఫ్రిజ్ వంటి వాటిని పూర్తిగా ఆఫ్ చేశారు లేదో సరిచూసుకోండని సూచించారు. ఇంట్లో ఉండే వృద్ధులు. మహిళలు అపరిచితులు ఎవరైనా వస్తే నమ్మకుండా అప్రమత్తంగా ఉండేలా ముందే చెప్పండి అన్నారు అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ధర్పల్లి సిఐ రామన్ అన్నారు. దొంగతనాల నివారణలో భాగస్వామ్యులు కావాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తుంది. అత్యవసర సమయంలల్లో ప్రజలు ఎప్పుడైనా డయల్ 112 సేవలను సద్వినియోగం చేసుకోవాలని ధర్పల్లి సిఐ రామన్ తెలిపారు

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

శుక్రవారం
అక్టోబర్ 09, 2026

# కల్లు దుకాణాల్లో అధిక ధరల వసూళ్లు

**ప్రజల బేజారు.. - కల్తీ కళ్ళు విక్రయాల జోరు**
**- మామూళ్ల మత్తులో మూడు పువ్వులు ఆరు కాయలుగా**
**అధికారుల తనిఖీ ఎక్కడ?**
**-రైతులు, పేద ప్రజల ఆవేదన**
**పేదెడి గుండె గుబులు ఉంటుంది.**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ రూరల్. భీమ్గల్ ధర్పల్లి ఇందల్వాయి. జక్రాన్ పల్లి.. రూరల్ సౌత్ మండలంలోని అన్ని గ్రామాలలో కల్తీకల్లు విక్రయాలు జోరందుకున్నాయి, కనివిని ఎరుగని రీతిలో ఇందల్వాయి మండలంలోని కల్తీ కళ్ళు వ్యాపారులు సిండికేట్ గా మరి కల్తీకలను అధిక ధరలకు విక్రయిస్తుంది. దీనిపై సంబంధిత ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చిన కనీసం స్పందించడం లేదని ఇందల్వాయి మండలానికి చెందిన కళ్ళు విక్రయాదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూళ్ల మత్తులో అధికారులు. అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందల్వాయి మండల కేంద్రంలోని కల్లు దుకాణాల్లో అధిక ధరలకు కట్టు విక్రయిస్తున్నారంటూ రైతులు, పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా కష్టపడి వచ్చిన కూలీలు, రైతులు సేదతీరేందుకు కల్లు దుకాణాలకు వస్తుండగా, నిర్ణయించిన ధరల కంటే



అదనంగా దద్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెట్టు నుండి సేకరించిన కల్లును మాత్రమే విక్రయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా పేర్కొన్న ప్పటికీ సంబంధిత అధికారులు వ్యాపారుల ముడుపులకు ఆశపడి కల్తీకల్లు విక్రయాలకు సహకారం అందిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. జిల్లా ఎక్సైజ్ కమిషనర్ అవినీతి ఆరోపణ కేసులో జైలు జీవితం గడుపుతున్న దృశ్యం ప్రజలకు సుపరిచితమే, అయినాఎక్సైజ్ కమిషనర్ స్థాయి నుండి ఎస్సై స్థాయి కానిస్టేబుల్ స్థాయి. వరకు అవినీతి ఉచ్చులో మునిగి తేలుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.రూ.10 ఉండాల్సిన సీసాను రూ.15కు విక్రయిస్తున్నారని పలువురు వినియోగదారులు వాపోతున్నారు. కల్లు దుకాణాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచీ పేద ప్రజల ను దోచుకుంటున్నారని వారు అరోపించారు.ఒకవైపు ప్రభుత్వం రైతులు, పేద ప్రజల సంక్షేమానికి చెర్యలు తీసుకుంటుంటే, మరోవైపు, కల్లు దుకాణాల్లో అధిక ధరల వసూళ్లతో ప్రజలపై భారం మోపుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు కల్లు దుకాణాలను ధర్పల్లి భీమ్గల్ సిరికొండ మండలాల్లో ముమ్మరంగ తనిఖీ చేసి అధిక ధరలు నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.తనిఖీ చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు, పేద ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్.

**మన దునియా,కాళేశ్వరం'అక్టోబర్ 08**

కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు.అనంతరం ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్ వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో తరచుగా నమోదయ్యే నేరాలు, గ్రామాల పరిస్థితి, శాంతిభద్రతలు, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీట్లో ఉన్న వ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించిన ఎస్పీ,రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని పోలీస్‌స్టేషన్ కావడంతో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





# అప్రమత్తమైన ఓ వీవోఏ

**సంఘాల సొమ్ముకు..**
**అవినీతి గండం..**
**మహిళా సంఘాలను దోచుకుంటున్న అవినీతి జలగలు..!**
**నెలవారీ రుణం చెల్లిస్తున్నా తీరని అప్పులు..**
**డిచ్ పల్లి మండలంలో వెలుగుచూసిన అక్రమాలు..**
**మన దునియా స్పెషల్ ఫోకస్ :**
**బ్యాంకులకు చేరని సంఘాల సొమ్ము**
**మన దునియా ప్రతినిధి వివరాలు సేకరిస్తున్నారని తెలుసుకొని అధికారుల గుండెల్లో గుబులు.**




**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

గ్రామాల్లో మహిళ సాధి కారతకు, స్వయం సమృద్ధికి ఆసరాగా నిలుస్తున్న పొదుపు సంఘాల వ్యవస్థను కొందరు వీవోఏలు అవినీతిమయం చేస్తున్నారు. అధికారుల అండ తో సభ్యులు కష్టపడి సంపాదించిన డబ్బులను మాయం చేస్తు న్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ వాటిని పక్కదారి పట్టిస్తున్నట్లు వీవో ఏలపై ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరుతున్నారు.

**సంఘాల సొమ్ముకు.. అవినీతి గండం..**

కార్యవషన్ అధ్యక్షు మోహన్ ఎన్నిపాఠశాల ఉ చారు. ఈ రా పాఠశాల హె లుల రఘ పాల్గొన్నారు.మహిళా సంఘాలను దోచుకుంటున్న అవినీతి జలగలు..!లి నెలవారీ రుణం చెల్లిస్తున్నా తీరని అప్పులు..
“ బ్యాంకులకు చేరని సంఘాల సొమ్ము అవిరీతికి పాల్పడుతున్న విదోవిలు ఆ సంసరిస్తున్న అత్యంత విస్తుగొలుపుతోంది. సంఘ సభ్యుల నుంచి వాయిదాల రూపంలో వచ్చే పెద్ద మొత్తాలను తమ జేబుల్లో వేసుకుంటూ, అమాయక మహిళలను నిలువునా ముంచుతున్నారు. సభ్యుల వద్ద రూ. 50 వేలు తీసుకుని, తమ వద్ద ఉండే డిపాజిట్ వోచర్పై రూ.50 వేలు అని రాసి సంతకం చేసి. సభ్యులకు ఇస్తున్నారు. బ్యాంకులో మాత్రం కేవలం రూ.10 వేలు మాత్రమే జమ చేస్తూ, మిగిలిన రూ. 40 వేలు తమ సొంత అవసరాలకు వాడుకుంటున్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. వీనోపిలు క్రమం తప్పకుండా వోచర్లు ఇస్తుండడంతో, తము రుణం క్రమంగా తీరుతోందని మహిళలు పూర్తిగా

డిచ్ పల్లిలో వెలుగుచూసిన అక్రమాలు..!

సరిగ్గా ఇలాంటి ఘటనే డిచ్ పల్లి మండలంలోని ఒక గ్రామంలో తాజాగా వెలుగుచూసింది. గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యులు తమ రుణ వాయిదా లను చపపట కకుం తప్పకుండా తండేల చొప్పున స్థానిక వీనోఏకు చెల్లిస్తూ చెల్లింపుల ముగియడంతో రుణం తీరిపోయిందని భావించిన మహిళలు రుణ విముక్తి పత్రం కోసం బ్యాంకుకు వెళ్లారు బ్యాంకు అధికారులు ఖాతా పుస్తకాలను పరిశీలించి ‘మీ రుణం ఇంకా పూర్తి కాలేదు. పెద్ద మొత్తంలో బాకీ ఉంది‘ అని చెప్పడంతో మహిళలు ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. అసలు విషయం ఆరా తీస్తే.. తాము ప్రతి నెలా చెల్లించిన రూ.50వేలకు గానూ, వీవోఏ బ్యాంకు ఖాతాలో కేవలం రూ.10 వేలు జమ చేసినట్లు ఆధారాలతో సహా బయటపడింది.

అప్రమత్తమైన ఓ వీవోఏ

మన దునియా ప్రతినిధి వివరాలు తెలుసుకోవడంతో ‘సమాఖ్య రుణాల్లో చేతివాటం ఒక గ్రామ వీనోఏకు భయం పట్టుకుంది. ఎక్కడ తన అవినీతి బందారం బయట పడుతుందోనని హైరానాకు గురవుతున్నట్లు తెలిసింది. ఎవరైనా వచ్చి బ్యాంకు లింకేజీ.. ఇతర రుణాల గురించి ఆరా తీస్తే చెప్పవద్దని మహిళా సభ్కులను హోన్నం చేసుకునే పనిలో నిమగ్నమైనట్లు వాపోతున్నారు.బుక్కుల నిర్వహణపై అనుమానాలు..?

మహిళా సంఘాల లావాదేవీలో వీనోఏల పాత్ర కీలకం. అయితే సంఘాల పొదుపు బ్యాంకు జను బుక్కులను సభ్యులకు ఇవ్వకుండా కొందరు వీవోఏలు తమ దగ్గరే ఉంచుకుంటున్నారు. సంఘ సభ్యులు కేవలం వీనోఏ ఇచ్చే కాగితపు వోచర్లను సమ్ముతున్నారు. సంబం ధిత అధికారులు, ఏపీఎంలు గ్రామీణ స్థాయిలో వీనో ఏల పనితీరును, రికార్డులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయ డంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే ఆడిటింగ్ రామమాత్రం జరుగుతోందని, ఏటా జర గాల్చిన సంఘాల ఆడిటింగ్ ప్రక్రియ కాగితాలకే పరి మితం కావడంతో అవినీతి జలగలు ఏళ్ల తరబడి తప్పించుకుంటున్నట్లు ఆరోపణలు తీవ్రమయ్యాయి. సెర్ప్ ఉన్నతాధికారులు స్పందించి మహిళా సంఘా ల ఖాతాలపై ఆడిటింగ్ జరిపించి వీనోఏల పై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

# జల సిరి అవగాహన కార్యక్రమం..

**నిజామాబాద్ జిల్లా మన దునియా:**

నిజామాబాద్ జిల్లామెండోరా మండలంలోని వెల్గటూర్ గ్రామ పంచాయతీలో గురువారం రోజున ఎంపిడిఓ లక్ష్మణ్ గారి ఆద్వర్యశీలో “జల సిరి“అవగాహన కార్యక్రమం జరిగినది.నీటి సంరక్షణ,పర్యవరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమన్ని ప్రారంబిశీ చారు.ఈ సందర్భంగా సర్పంచ్ కావ్య సతీష్మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంకుడు గుంత,ఫార్మ్ ఫాడ్,ఉరకుంట,బోర్ బావుల రీఛార్జ్ నిర్మాణాల ద్వార భూగర్భా జలాలను పెంచడం,వర్షపు నిటిని సశీరక్షించడం, భవిష్యత్తు తరల కోసం జల వానరులు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కార్యదర్శి భార్గవ్, జీపీ ఓ అశోక్, కరోబార్ చిన్నయ్య, ఫీల్డ్ సహాయకులు తిరుపతి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు ...





మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శుక్రవారం
అక్టోబర్ 09, 2026

# వరి ధాన్యానికి ఈసారి భారీ డిమాండ్ ఏర్పడింది. ఖరీఫ్ సీజన్ కామారెడ్డి.

## - ప్రభుత్వంకొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ఉమ్మడి, నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాల్లో వరిసాగు ఆశాజనకంగా ఉండడంతో పంట చేతికొచ్చే సమయానికి వ్యాపారులు ముందుగానే రంగంలోకి దిగారు. ఇతర జిల్లాల్లో వరి సాగు విస్తీర్ణం తగ్గడంతో ధాన్యం లభ్యత తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్న వ్యాపారులు.. ముందుగానే రైతులతో ఒప్పందాలు చేసుకునేందుకు గ్రామాల బాట పడుతున్నారు. కొందరు రైతులకు అడ్వాన్సులు చెల్లిస్తూ ధాన్యాన్ని దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎల్లారెడ్డి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంవ్యాపారులే రైతుల వద్దకు..తెగుళ్లతో సన్నాలకు దెబ్బ

అడ్వాన్సులతో రైతులను ప్రసన్నం చేసుకునే యత్నం క్వింటాలుకు రూ.3,100 నుంచి రూ.3.200 వరకు చెల్లింపులు ప్రకాకముందే ప్రైవేట్ వ్యాపారులు రైతుల వద్దకు చేరుకోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల్లో సూర్యాపేట. వర్ని, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాలకు చెందిన రైస్ మిల్లర్లు గ్రామాల్లో రైతులను కలిసి ధాన్యం కొనుగోలుకు ముందుకొస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో క్వింటాలుకు సుమారు రూ.3.100 వరకు పచ్చి వడ్లను కొనుగోలు చేసినట్లు సమాచారం. వారం రోజుల పాటు చెల్లింపును వాయిదా వేసేందుకు రైతులు అంగీకరిస్తే క్వింటాలుకు రూ.3.200 వరకు చెల్లించేందుకు వ్యాపారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

### వ్యాపారులే రైతుల వద్దకు..

ఈ సీజన్లో రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తీసుకెళ్లడం కంటే.. వ్యాపారులే రైతుల పొలాల వద్దకు వచ్చి కొనుగోలు చేసే పరిస్థితి కనిపిస్తోంది. రానున్న రోజుల్లో డిమాండ్ మరింత పెరిగితే ధరలు ఇంకాస్త పెరిగే అవకాశముందని వ్యాపారవర్గాలు భావిస్తున్నాయి. ఈ ఏడాది ఎల్నిు ప్రభావంతో రాష్ట్రంలోనితెగుళ్లతో సన్నాలకు దెబ్బ మరోవైపు జిల్లాలో సన్న ధాన్యం పంటకు తెగుళ్ల బెడద రైతులను కలవరపెడుతోంది. ముఖ్యంగా అగ్గి తెగులు, పచ్చదోమ వంటివి సోకుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం పంట కోత దశలో ఉండడంతో దిగుబడిపై ప్రభావం

### వ్యాపారుల గ్రామాల బాట..

" వరి ధాన్యానికి భారీ డిమాండ్ రైతుల వద్దకే రైస్ మిల్లర్లు..మద్దతు ధరకు మించి చెల్లింపులకు సిద్ధం.. అడ్వాన్సులతో రైతులను ప్రసన్నం చేసుకునే యత్నం క్వింటాలుకు రూ.3,100 నుంచి రూ.3.200 వరకు చెల్లింపులు పలు జిల్లాల్లో కరువు పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందన్న హెచ్చరికలు రైతుల్లో ఆందోళన కలిగించాయి. ఖరీఫ్ ప్రారంభంలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పంటలపై రైతులు ఆశలు వదులుకునే పరిస్థితి ఏర్పడింది. అయితే అనంతరం వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన మార్పులతో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు



ఆశాజనకంగా కురిశాయి. దీంతో వరితో పాటు ఇతర పంటలు కూడా మంచి దిగుబడులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

### నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో..

నిజామాబాద్ జిల్లాలో ఈ వానాకాలం సీజన్లో సుమారు 4,35,806 ఎకరాల్లో వరి సాగు చేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి పంట కోత దశకు చేరుకుంది. దీంతో మిల్లర్లు, వ్యాపారులు ముందుగానే ధాన్యం కొనుగోళ్లపై దృష్టి సారిస్తున్నారు. అలాగేపడుతుందేమోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మరికొద్ది రోజుల్లో కోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.ధర మరింత పెరిగేనా?కామారెడ్డి జిల్లాలో ఈ వానాకాలంసీజన్లో 3,19,361 ఎకరాల్లోవరి సాగు చేశారు. ఇందులో1.09.967 2 ధాన్యం, సుమారు 2.10లక్షల ఎకరాల్లో దొడ్డురకం ధాన్యం సాగైంది.రెండేళ్ల క్రితం వరకుఇతర జిల్లాల్లో వరి సాగు తగ్గడం, కామారెడ్డి-నిజామాబాద్ జిల్లాల్లో ధాన్యం దిగుబడులు ఆశాజనకంగా ఉండటం, మిల్లర్ల నుంచి ముందుగానే డిమాండ్ రావడం వంటి పరిణామాలతో ధాన్యం ధరపై ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం క్వింటాల్కు రూ.3.100 వరకు పలుకుతున్న ధర... చెల్లింపుల విషయంలో రైతులు కొంత గడువు



ఇస్తేరూ.3,200 వరకు చేరే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యేలోపే ప్రైవేట్ వ్యాపారులు సన్నాల సాగు 60 వేల ఎకరాలు దాటకపోగా.. ప్రభుత్వం సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలు రూ.500 బోనస్ ప్రకటించడంతో ఈసారి రైతులు భారీగా సన్న రకాలను సాగు చేశారు. అధికారుల అంచనాల ప్రకారం ఎకరాకు సగటున 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తే.. జిల్లాలో సుమారు 2.35 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది.

### బోనస్ కోసం రైతుల ఎదురుచూపులు

సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించినప్పటికీ గత యాసంగి సీజన్ కు సంబంధించిన బోనస్ డబ్బులు ఇంకా అందకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. గత యాసంగిలో సుమారు 28,326 మంది రైతుల నుంచి సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. మద్దతు ధరకు సంబంధించిన నగదు రైతుల ఖాతాల్లో జమ అయినప్పటికీ.. బోనస్ డబ్బుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ వానాకాలం సీజన్లోనైనా ప్రభుత్వం సన్న ధాన్యానికి ప్రకటించిన బోనస్ ను సకాలంలో చెల్లిస్తుందా? లేదా? అనే సందేహం రైతుల్లో నెలకొంది.

# ఆరియా క్యాన్సర్ సెంటర్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

## రొమ్ము క్యాన్సర్పై అవగాహనకు ప్రాధాన్యం

**మన దునియా,గుంటూరు, అక్టోబర్ 08**

లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్కు చెందిన ఆరియా క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం గుంటూరులోని లలిత పీవీఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో నెలవారీ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి ఉచిత నివారణ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా రెండవ గురువారం ఈ శిబిరం జరుగుతుంది. ఆసుపత్రి వ్యవస్థాపకులు, ఛైర్మన్ డా. పి.వి. రాఘవశర్మ, మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. విజయ గార్ల ఆశయ సాధనలో భాగంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఆరియా క్యాన్సర్ సెంటర్ హెడ్, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా. బైరపనేని స్రవంతి దీనికి నేతృత్వం వహిస్తున్నారు. అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా పాటిస్తున్న నేపథ్యంలో, ఈ నెల శిబిరంలో రొమ్ము ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు.ప్రస్తుతం భారతదేశంలో మహిళల్లో అత్యధికంగా కనిపిస్తున్న క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్. ఐసీఎంఆర్ జాతీయ క్యాన్సర్ రిజిస్ట్రీ కార్యక్రమం అంచనాల ప్రకారం 2024లో దేశంలో సుమారు 2.27 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబోకాన్ గణాంకాల ప్రకారం 2022లో దాదాపు 98,000 మరణాలు నమోదయ్యాయి. రొమ్ము క్యాన్సర్ మరణాల్లో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. కేసులు ఏటా 5 శాతానికి పైగా పెరుగుతున్నాయని ఇటీవలి ఐసీఎంఆర్ అధ్యయనం వెల్లడించింది. యువతుల్లో కూడా ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తోందని వైద్యులు తెలిపారు. పాశ్చాత్య దేశాల మహిళలతో పోలిస్తే భారతీయ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ దాదాపు పదేళ్లు ముందుగానే వస్తోంది. రొమ్ము క్యాన్సర్ బాధితుల్లో 15 నుంచి 25 శాతం మంది 40 ఏళ్ల లోపు వారేనని దేశంలోని పలు ఆసుపత్రుల అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ వయసు వారిలో వ్యాధి మరింత తీవ్రంగా ఉంటుందని కూడా అవి తెలిపాయి. అయినప్పటికీ 30 నుంచి 69 ఏళ్ల వయసున్న మహిళల్లో కేవలం 1.6 శాతం మంది మాత్రమే ఇప్పటివరకు స్క్రీనింగ్ చేయించుకున్నారు. 60 శాతానికి పైగా బాధితుల్లో వ్యాధి ముదిరిన దశలోనే బయటపడుతోంది.ఈ సందర్భంగా డా. బైరపనేని స్రవంతి మాట్లాడుతూ, ఏదైనా బయటపడుతుందేమోనన్న భయంతో చాలా మంది మహిళలు పరీక్షలు చేయించుకోవడానికి వెనుకాడుతున్నారని అన్నారు. "లేని క్యాన్సర్ను ఏ స్కాన్ కూడా గుర్తించదు. చాలా మంది మహిళలకు స్క్రీనింగ్ ఒక భరోసాను ఇస్తుంది. ఒకవేళ క్యాన్సర్ ఉన్నట్లయితే, దానిని ముందుగా గుర్తించడం ఎంతో మార్పు తెస్తుంది. చికిత్స సులభమవుతుంది, కోలుకోవడం మెరుగ్గా ఉంటుంది, కుటుంబంపై ఆర్థిక భారం కూడా చాలా తగ్గుతుంది. రొమ్ము క్యాన్సర్ను ముందుగా గుర్తించిన మహిళల్లో చాలామంది సంపూర్ణ, ఆరోగ్యకరమైన జీవితం గడుపుతున్నారు. తొలి దశలో గుర్తించిన రొమ్ము క్యాన్సర్ పూర్తిగా నయమయ్యే అవకాశాలు చాలా ఎక్కువ" అని ఆమె పేర్కొన్నారు. మహిళలు ఈ క్రింది స్క్రీనింగ్ సూచనలు పాటించాలని వైద్యులు సూచించారు:

# స్థానిక ఎన్నికల్లో బాబు-పవన్ పొత్తు

## - అగ్రనేతల లెక్కలు ఓకే.. మరి క్షేత్రస్థాయి కేడర్ సమన్వయం సాధ్యమేనా?

**మన దునియా, ఆంధ్రప్రదేశ్:అక్టోబర్ 08**

ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనున్న వేళ, అధికార ఎన్డీయే కూటమిలో సీట్ల సర్దుబాటు అత్యంత సంక్లిష్టమైన ఘట్టంగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉండవల్లిలో సమావేశమై పొత్తులు, మేయర్, జెడ్పీటీసీ, చైర్పర్సన్ స్థానాల విభజనపై సుదీర్ఘంగా చర్చించారు. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో అగ్రనేతలు ఇద్దరూ కలిసి ఒక నిర్ణయం తీసుకుంటే నియోజకవర్గ స్థాయి వరకు కేడర్ క్రమశిక్షణతో పనిచేసింది. కానీ, గ్రామీణ, పట్టణ స్థాయి పోలింగ్ బూత్ల వద్ద ముఖాముఖి తలపడే స్థానిక పోరులో కేవలం బాబు-పవన్ల భేటీలు, పిలుపులు కింది స్థాయి శ్రేణులను పూర్తిగా ఒకే తాటిపైకి తేగలవా అనేది ఇప్పుడు ఏపీ రాజకీయంలో అసలైన ప్రశ్న.




### జనసేన క్యాడర్ ఆశలు ఎక్కువే!

శాసనసభ ఎన్నికల్లో 21 స్థానాల్లో పోటీ చేసి 100% స్ట్రైక్ రేట్ సాధించిన తర్వాత జనసేన కేడర్ ఆత్మవిశ్వాసం, ఆకాంక్షలు ఆకాశాన్ని తాకాయి. సార్వత్రిక ఎన్నికల సమయాన రాష్ట్ర ప్రయోజనాల కోసం 21 సీట్లకే పరిమితమయ్యామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం తమ ఆత్మగౌరవానికి భంగం కలగనివ్వబోమని పవన్ కళ్యాణ్ తో పాటు జనసేన ముఖ్య నేతలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో జనసేన గ్రాఫ్ బలంగా ఉందని, అసెంబ్లీ ఎన్నికల నాటి ఫార్ములా ఇక్కడ వర్తించదని కేడర్ ఇప్పటికే తెగేసి చెబుతోంది. 30 శాతానికి పైగా స్థానాలు దక్కించుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో సొంత నాయకత్వాన్ని బలపరుచుకోవాలని జనసేన పట్టుబడుతోంది.

### టీడీపీ క్యాడర్ బలం ఉన్న చోట్ల వెనక్కి తగ్గదు!

అటు తెలుగుదేశం పార్టీకి గ్రామీణ ఏపీలో ఐదు దశాబ్దాల బలమైన ఓటు బ్యాంకు, బూత్ స్థాయి బలగాలు ఉన్నాయి. గత ఐదేళ్లుగా వైఎస్సార్సీపీ వేధింపులు ఎదుర్కొని, స్థానికంగా పార్టీ జెండాను నిలబెట్టిన టీడీపీ గ్రామ స్థాయి నేతలు ఈసారి ఎలాగైనా పదవులు చేజిక్కించుకోవాలని ఆరాటపడుతున్నారు. చంద్రబాబు ఎన్ని సర్దుబాట్లు చెప్పినా.. తమకు దక్కాల్సిన సర్పంచ్, ఎంపీటీసీ లేదా కౌన్సిలర్ సీటును జనసేనకో, బీజేపీకో కేటాయిస్తే ఊరుకునే పరిస్థితి క్షేత్రస్థాయి టీడీపీ నేతల్లో లేదు. ఒకవేళ పార్టీ నుంచి అధికారికంగా బి-ఫామ్ రాకపోయినా 'రెబెల్స్'గా అభ్యర్థులను దింపడానికో లేదా స్వతంత్రంగా పోటీ చేయడానికో స్థానిక టీడీపీ శ్రేణులు వెనుకాడేలా లేవు. ప్రతిపక్ష వైఎస్సార్సీపీ ఈ కూటమిలోని అసమ్మతిని అనుకూలంగా మార్చుకోవడానికి వేచి చూస్తోంది. నియోజకవర్గ స్థాయిలో చంద్రబాబు, పవన్ ఎంత మైత్రిని ప్రదర్శించినా, పంచాయతీ, వార్డు స్థాయిలో కుటుంబాలు, పాత కక్షలు, వ్యక్తిగత ప్రాబల్యాలే గెలుపోటములను శాసిస్తాయి. కూటమిలో సీటు దక్కని టీడీపీ లేదా జనసేన అసంతృప్త నేతలు తిరుగుబాటు అభ్యర్థులుగా పోటీ చేస్తే ఓట్లు చీలిపోవడం ఖాయం. ఆ చీలిక ద్వారా తాము పుంజుకోవచ్చని వైఎస్సార్సీపీ ఆశిస్తోంది. ఈ రకమైన సాంప్రదాయ స్థానిక వైరుధ్యాలను అగ్రనేతలు పైస్థాయి నుంచి నియంత్రించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి.

### బలమున్న చోట పోటీ

ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు చంద్రబాబు బలం ఉన్న చోట మిత్రపక్షానికే ప్రాధా2న్యం అనే ఫార్ములాను ప్రతిపాదించారు. అయితే, ఒక నిర్దిష్ట పంచాయతీలో లేదా వార్డులో టీడీపీకి ఎక్కువ బలముందా, లేక జనసేనకు ఉందా అని తేల్చడం కత్తిమీద సాము లాంటిది. పార్టీ కమిటీల నిర్వహణ, ఉమ్మడి సర్వేలు, నామినేటెడ్ పదవుల హామీలతో అసంతృప్తిని చల్లార్చాలని బాబు-పవన్ ప్రయత్నిస్తున్నప్పటికీ, అధికారం తలుపు తడుతున్న వేళ పదవుల కోసం ద్వితీయ శ్రేణి నేతల మధ్య పోటీ రాపిడికి దారితీస్తోంది. రాష్ట్రస్థాయిలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ల ఐక్యత ఎంత పటిష్టంగా ఉన్నప్పటికీ, స్థానిక ఎన్నికలు అనేది పూర్తిగా కింది స్థాయి నాయకుల ఉనికి, భవిష్యత్తుకు సంబంధించిన అంశం. పంచాయతీ, మున్సిపాలిటీ స్థాయిలో చోటుచేసుకునే ఫ్రెండ్లీ ఫైట్లు లేదా తిరుగుబాట్లు ప్రధాన కూటమి ఐక్యతను దెబ్బతీయకుండా, కేడర్ను సమన్వయం చేయడమే అమరావతి పెద్దలకు రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు కానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com